www.aakshitha.com

People's voice


అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం | 03 | జూన్ | 2026 | పేజీలు: 08



## అర్హతే కొలమానం.. ఇళ్ల పంపిణీలో

# రాజకీయం లేదు

**507 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పంపిణీ**

**మంత్రి పొంగులేటి**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శాయంపేటలో నిర్మించిన ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం మంగళవారం కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి ..మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను

# విజయవంతం చేయాలి

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులకు,**

**రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు.**





**మహబూబ్ నగర్ ,అక్షిత ప్రతినిధి:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ , నారాయణపేట, గద్వాలలో చేపట్టిన కీలక సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు ఆదేశించారు. పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, ఎమ్మెల్యేలు ..మిగతా 2లో



## సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా

# ప్రభుత్వ పరిపాలన



**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా**

**ఖమ్మం జిల్లాలో 59,448 కొత్త రేషన్ కార్డులు**

**మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో రూ.303.55 కోట్ల మేర ఆదా**

**గృహజ్యోతి ద్వారా 2,50,204 కుటుంబాలకు ఉచిత విద్యుత్**

**458 స్వశక్తి భవన నిర్మాణ పనులు, 200 పరిశ్రమలకు అనుమతులు మహిళలు యువతకు ఆర్థిక బలోపేతం**

**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ..మిగతా 2లో

## అవతరణ వేళ.. అమరుల

# త్యాగాల స్మరణ

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**వీరులకు వందనం చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు**

**ఆదిలాబాద్‌లో ఇందిరమ్మ గృహాల ప్రవేశం**

**ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



**అదిలాబాద్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ వెల్ఫేర్) మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

అంతకుముందు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద, కలెక్టరేట్ ప్రాంగణంలోని అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ చౌక్ లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ, అతిథులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి తన అధికారిక సందేశాన్ని అందించారు. అనంతరం రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దుర్వ యేత్మ, తొడసం పూర్ణాబాయి, దుర్వ కమలాబాయి, ఆత్రం రత్నాబాయి, రాథోడ్ పుష్పలత లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అతిథుల చేతుల మీదుగా పంపిణి చేశారు. అలాగే మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పురోగతిని సాధించడంలో కృషి చేసిన ఆదిలాబాద్ ..మిగతా 2లో



## అమరవీరుల కుటుంబాలకు

# ఘన సన్మానం

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన**

**స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ**

**మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ ..మిగతా 2లో



## అర్హతే కొలమానం.. ఇళ్ల పంపిణీలో రాజకీయం లేదు

**మొదటి పేజీ తరువాయి...**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొత్తం 507 రెండు పడకల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లక్కీ డ్రా విధానం ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు చేశారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నాను. ఇల్లు కోసం ఆశగా ఎదురు చూసిన కుటుంబాల కళ్లలో ఆనందం చూడాలన్న నా కోరిక నేడు నెరవేరింది. నిరాశ్రయ కుటుంబాలకు సొంత గూడు అందించడం కంటే గొప్ప సంతృప్తి ఇంకొకటి లేదు అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు. గృహం అనేది ప్రతి కుటుంబానికి ప్రాథమిక అవసరమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కార్యక్రమం సందర్భంగ సభా ప్రాంగణంలో లబ్ధిదారుల కుటుంబాలు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అవతరణ వేళ అమరుల త్యాగాల స్మరణ

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామీణ మండలం బుర్నూర్ గ్రామ సర్పంచ్ ఆత్రం గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ఈ. రాకేష్, బోథ్ మండలం ధన్నూర్ గ్రామ సర్పంచ్ ఎల్మ రోహిని వినయ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇందూరి శిరీష, బేల మండలం డోప్టాలా గ్రామ సర్పంచ్ బోడకుంటి వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి జి. దేవన్నలకు ప్రసంశా పత్రాలను అందజేశారు. స్వయం ఉపాధి కోసం సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక పునరావాస పథకంలో భాగంగా ఇద్దరు ట్రాన్స్ జెండర్లకు ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున చెక్కులను, కొత్తగా మీసేవా కేంద్రాల నిర్వహణకు ఎంపికైన ఐదుగురికి మీ సేవా కేంద్రాల మంజూరి పత్రాలను అందజేశారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 13 మంది దివ్యాంగులకు సుమారు 7 లక్షల రూపాయల విలువ చేసే ఉపకరణాలను ఉచితంగా పంపిణి చేశారు. ఇందులో మొబైల్ బ్యాటరీ ట్రై సైకిళ్లు ఉన్నాయి.

అనంతర కలెక్టర్ సమావేశ మందిరంలో సిఎం-కప్ విజేతలను సన్మానించి, ప్రోత్సాహకంగా 10 వేల రూపాయలను ప్రభుత్వ విప్ అందజేషారు. అలాగే తెలంగాణగా రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఈ సందర్బంగా ఘనంగా సన్మానించారు.

**ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా.......**

ఇందిరమ్మ ఇళ్ళు పథకం దేశానికే ఆదర్శం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం పట్టణంలోని 42వ వార్డు రిక్షా కాలనీలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు బైష్ ఠాకూర్ మంగళ, గణపత్ వార్ దేవమ్మ-వసంత్ రావుల గృహ ప్రవేశానికి ప్రభుత్వ సలహాదారులు తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ప్రభుత్వం సలహాదారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని నీరుపేదల కళను నిజం చేస్తుందని, అందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా విడతల వారీగా లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలను అందజేస్తుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్, అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, ఎస్.రాజేశ్వర్, గృహనిర్మాణ శాఖ పిడి శంకర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా

# ప్రభుత్వ పరిపాలన

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పెవిలియన్ గ్రౌండ్ వద్ద నున్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి నివాళులు అర్పించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కమల్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక



వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విద్యా రంగంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1,187 ప్రభుత్వ పాఠశాలల్లో 61,065 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. అభయహస్తం కార్యక్రమం క్రింద ఖమ్మం జిల్లాలో 59 వేల 448 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 2,01,163 మంది కొత్త లబ్ధిదారులకు ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సిపి సునీల్ దత్ అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అమరవీరుల కుటుంబ సభ్యులు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పోలీసు అధికారులు వివిధ శాఖల సిబ్బంది విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులలు వారి కుటుంబ సభ్యులు మీడియా ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యటన మార్గం, భద్రతా ఏర్పాట్లు, ప్రజా ప్రతినిధుల సమన్వయం, సాగునీటి ప్రాజెక్టుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సవివరంగా మంత్రులు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. సాగునీటి రంగ అభివృద్ధి ద్వారా వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మితమవుతున్న నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు వరంగా మార్పు చెందుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 4, 5 తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రాజెక్టులను సందర్శించి వాటి పురోగతిని పరిశీలించనున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రాజెక్టుల ప్రాధాన్యత, వాటి ద్వారా సాగులోకి వచ్చిన కొత్త ఆయకట్టు, రైతులకు కలిగిన ప్రయోజనాలు,



భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను సమగ్రంగా ముఖ్యమంత్రికి అధికారులకు సూచించారు. పర్యటనలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, రవాణా, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో అవసరమైన ముందస్తు చర్యలతో పాటు సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, జిల్లాల వారీగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి సూచించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రాజెక్టుల సందర్శన పనుల పురోగతి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. మహబూబ్ నగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి డి జానకి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వివరిస్తూ, మహబూబ్నగర్ జిల్లాలో కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల సందర్శన ఉంటుందని, సందర్శనకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ మంత్రులకు తెలిపారు. .

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎస్. పి. డి. జానకి, ఆర్.డి. ఓ నవీన్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ



ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ఆయా శాఖల కార్యక్రమాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరి సహకారంతో అన్ని రంగాలలో ప్రభుత్వం ముందుకు సాగుతుంది

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### ప్రభుత్వ చీఫ్ విప్, తెలంగాణ శాసనమండలి పట్నం మహేందర్ రెడ్డి

**వనపర్తి అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామజిక న్యాయం ప్రాతిపదికగా ప్రజలందరికీ పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తూ, సకలజనుల సంక్షేమానికి పాటుపడుతున్నదని చీఫ్ విప్, తెలంగాణ శాసనమండలి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. జూన్ 2, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అంతకుముందు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యఅతిథి పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇట్టి వేడుకలకు హాజరైన పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, కలెక్టర్, అదనపు కలెక్టర్లకు, జిల్లా న్యాయమూర్తులకు, జిల్లా ఎస్పీ, ఇతర ప్రజాప్రతినిధులకు, వివిద శాఖల జిల్లా అధికారులకు, విద్యార్థులకు, పుర ప్రముఖులకు నా హృదయ పూర్వక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామజిక న్యాయం ప్రాతిపదికగా ప్రజలందరికీ పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తూ, సకలజనుల సంక్షేమానికి పాటుపడుతున్నదన్నారు. ప్రణాళికాబద్ధమైన విధానాలు, ఆర్థిక క్రమ శిక్షణ, అందరి సహకారంతో అన్ని రంగాలలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించ తలపెట్టినందున జిల్లాలో ఇప్పటివరకు 9 అంశాలు అనగా పరిశుభ్రత, ఆరోగ్యం, రహదారి భద్రత అరైవ్ - అలైవ్, సంక్షేమ పథకాల అమలు, పిల్లల భద్రత, నో-డ్రగ్స్ ప్రచారం, రైతు సంక్షేమం, విద్యా, ఉపాధి అవకాశాలు, యువత, క్రీడలకు ప్రోత్సాహం, మహిళా శిశు సంక్షేమం





కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల వివరాలు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి సమావేశాలలో ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. మన రాజ్యాంగంలో పొందుపర్చినట్లు మన తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో 6 గ్యారెంటీలను ప్రకటించడం జరిగింది. ఆ దిశగా ప్రభుత్వం వివిద రకాల సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని తెలిపారు.

**మహాలక్ష్మి పథకం మహిళలకు వరం**

ఈ ప్రభుత్వం ప్రతి మహిళలను మహాలక్ష్మిగా చేయాలనే సంకల్పంతో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 48 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. ఇందుకు గాను రూ. 146.24 కోట్లను ప్రభుత్వం భరించిందన్నారు. మహిళా శక్తి పథకము కింద మండల మహిళా సమాఖ్యల ద్వారా 12 ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీ కి అద్దెకు ఇవ్వడం జరిగిందన్నారు. వీటి ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు దాదాపుగా 69 వేల చొప్పున మొత్తం రూ. 8 లక్షల 33 వేలు ఆదాయం వారికి లభిస్తుందని తెలిపారు.

**రూ. 500లకే వంటగ్యాస్ సరఫరా**

నానాటికీ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల ప్రభావం పేద ప్రజల పై పడరాదన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం కింద కేవలం రూ. 500 కే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. జిల్లాలో 85 వేల మందికి 3,71,068 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 11 కోట్ల 5 లక్షల వ్యయం అందించింది అన్నారు.

**మహిళల శక్తిగా మహిళా శక్తి పథకం**

ఈ పథకము ద్వారా జిల్లాలోని మహిళా సంఘాలను బలోపేతం చేయుటకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. జిల్లాలోని అమరచింత, వనపర్తి మండలాల లో జిల్లా మహిళా సమాఖ్యలకు "కుసుమ్ ప్రాజెక్టు" ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణం కొరకు రూ. 60 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా కొత్తకోట మండలం మిరాస్ పల్లి గ్రామములో 1 ఎకరం స్థలంలో బీపీసీఎల్ కంపెనీ ఒప్పందంతో రూ. 2కోట్లతో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఒక నాణ్యమైన చీర అందించే ఉద్దేశంతో వనపర్తి జిల్లాలోని 1,27,715 మంది మహిళా సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళా జిల్లా సమాఖ్య భవన నిర్మాణం కొరకు 5కోట్ల రూపాయల నిధులు మంజూరై పనులు వేగంగా కొనసాగుచున్నవని తెలిపారు. పేదలకు ఆరోగ్యదాయనిగా మారిన రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా అందరికీ ఆరోగ్యం సాధించాలనే లక్ష్యంతో, రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం జరుగుతుంది. గతంలో ఉన్న వైద్య చికిత్సల ఖర్చు పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి ఈ ప్రభుత్వం చెల్లించటం జరుగుతుందన్నరు. వనపర్తి జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 10,536 మంది రూ. 32.14 కోట్ల విలువైన వైద్య సేవలను వినియోగించుకున్నారన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను ముఖ్యఅతిథి సన్మానించారు. అనంతరం ఐ డి ఓ సి ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్ ను సందర్శించి సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల చిన్నారుల ద్వారా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా పర్యావరణ అవగాహన లో ప్రతిభ చాటిన వనపర్తి జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, కొత్తకోట జడ్పీహెచ్ఎస్ బాలికల, పెబ్బేరు కేజీబీవీ పాఠశాలలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి మున్సిపాలిటీ ఛైర్పర్సన్ మాధవి, జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేనినేనిపల్లి గ్రామంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### గ్రామ సర్పంచ్ గౌసుద్దీన్

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండల పరిధిలో దేనినేనిపల్లి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ13 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌసుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ ప్రసంగిస్తూ ఎంతోమంది ప్రాణ త్యాగాల వల్ల ఎన్నో ఉద్యమాల కారణంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తను సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన నాలుగు నెలల్లోనే దేనిని




పల్లి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని ఇంకా మునుముందు గ్రామ అభివృద్ధికి ముందుండి పనిచేస్తానని ఈ సందర్భంగా ప్రజల సమక్షంలో హామీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవినేని పల్లి గ్రామ ఉపసర్పంచ్ తిరుపతయ్య నాయక్ , ఐదో వార్డ్ నెంబర్ కల్మూరు కృష్ణ , అంగన్వాడి టీచర్ మాధవి , గ్రామ ఆశా వర్కర్ శారద భాగ్యలక్ష్మి . ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రామచందర్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలెం నారాయణ , కలుమూరి ఉమామహేశ్వర్ , పాలెం మల్లేష్ ,కుమ్మరి కృష్ణయ్య , శారద చిన్న మల్లేష్ , శారద పెద్ద మల్లేష్ , శారద బీరయ్య , సత్యనారాయణ గౌడ్ , గోదా పుల్లయ్య, గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పచ్చిరొట్టతో భూసారాన్ని పెంపొందించుకోవాలి..

### కాటారం మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ



**అక్షిత బ్యూరో జయశంకర్ భూపాలపల్లి :(కాటారం):** పచ్చిరొట్ట ఎరువుల సాగుతో భూసారాన్ని పెంచుకోవచ్చని, తద్వారా పంటల్లో అధిక దిగుబడులు సాధించవచ్చని కాటారం మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ తెలిపారు. రాబోవు వానాకాలం (2026) సీజన్‌ను పురస్కరించుకుని మండలంలోని రైతుల కోసం ప్రభుత్వ రాయితీపై జీలుగ, జనుము విత్తనాలు సిద్ధంగా ఉంచినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం మండల కేంద్రంలోని 'ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం' నందు ఈ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ప్రస్తుతం మండల కోటా కింద 75 క్వింటాళ్ల జీలుగ, 20 క్వింటాళ్ల జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

**ధరల వివరాలు:**

జీలుగ విత్తనాల మొత్తం ధర కిలోకు రూ. 163.50 కాగా, ఇందులో ప్రభుత్వం 50 శాతం రాయితీ (రూ. 81.75) భరిస్తుందని, రైతులు తమ వాటాగా రూ. 81.75 చెల్లించాలని తెలిపారు. ఈ లెక్కన 30 కిలోల ఒక బస్తా జీలుగ విత్తనాలకు రైతు రూ. 2452.50 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే జనుము విత్తనాల మొత్తం ధర కిలోకు రూ. 155.50 కాగా, ప్రభుత్వ రాయితీ రూ. 77.75 పోను, రైతు వాటా కింద రూ. 77.75 చెల్లించాలని వివరించారు. ఎకరానికి 12 కిలోల చొప్పున.. ఒక బస్తా (30 కిలోల) విత్తనాలు రెండున్నర ఎకరాల సాగుకు సరిపోతాయని స్పష్టం చేశారు.

**45 రోజుల్లో కలియదున్నాలి:**

తొలకరిలోనే రైతులు దుక్కి దున్ని ఈ పచ్చిరొట్ట విత్తనాలను చల్లుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు. విత్తిన 45 రోజులకు పంట పూత దశకు వస్తుందని, ఆ సమయంలో మొక్కలను భూమిలోనే కలియదున్నడం ద్వారా భూమికి నత్రజని, సేంద్రీయ కర్బనం అంది సారవంతంగా మారుతుందని తెలిపారు. రాయితీపై విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో కాటారంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# తిమ్మారెడ్డిపల్లిలో 13వ తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమం..



**కొండపాక అక్షిత ప్రతినిధి:** కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలం కారణంగా తెలంగాణ సాధించుకున్నామని వారిని స్మరించుకుంటు అమరవీరులకు జోహార్లు తెలిపారు.అనంతరం పంచాయతీ కార్యదర్శితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.తెలంగాణ సాధించుకున్న తర్వాత బంగారు తెలంగాణ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.సంక్షేమ ఫలాలు అందరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ ప్రేమలత మహేందర్ , పంచాయతీ కార్యదర్శి నర్సిములు,వార్డ్ సభ్యులు మల్లమారి జ్యోతి సంజీవ్, గద్దె రాజు, తుమ్మ స్వాతి రాజు, కుమ్మరి ఎల్లం, తుమ్మ నాగయ్య, నహీం, సార్ల కనకయ్య,ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీటీచర్లు,గ్రామ స్థాయి ఉద్యోగులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల లీడర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ప్రజల ఉద్యమం, అమర వీరుల త్యాగం వల్ల తెలంగాణ రాష్ట్రం

## మంత్రి వివేక్ వెంకటస్వామి




**మెదక్ అక్షిత బ్యూరో:** రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు, గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ ఆర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరులకు ఘనంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి , జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ , జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ,తూప్రాన్ డిఎస్పి, తాహసిల్దార్, ఎంపీడీవో, గ్రామ



సర్పంచ్,లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ...ప్రజల ఉద్యమం, అమరుల త్యాగం వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేస్తే చాలామంది అపహాస్యం చేశారని, అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ కోసం మద్దతు పలికాయన్నారు. వాయిస్ ఓటు తో తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిందనీ, వాయిస్ ఓటు కోసం జైపాల్ రెడ్డి ముందుకొచ్చారన్నారు. తెలంగాణ ఉద్యమంలో త్యాగం చేసిన 300 మందికి లక్ష రూపాయల చొప్పున అందించామన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ముందు చూపు వల్ల తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. విద్య ,వైద్యం కోసం ప్రభుత్వం చొరవ చూపుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు,ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనీ పేర్కొన్నారు. నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు నెలకొల్పి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల పేరిట కాలయాపన చేసిందన్నారు. గతం కంటే 30 శాతం ధాన్యం అదనంగా కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తుంది మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కిలా వరంగల్ కుష్‌మహల్ ప్రాంగణంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారి తో పాటు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,డిసిపి అంకిత్ కుమార్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఖుషి మహల్ లో ఏర్పాటుచేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని పోలీసుల గౌరవ వందన స్వీకార అనంతరం పతాకావిష్కరణ గావించి జిల్లా ప్రగతి సందేశానికి ప్రజలకు వివరించారు.అనంతరం సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ అనంతరం వివిధ శాఖల అసెట్స్ పంపిణీ చేశారు.

అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రివర్యులు మరియు జిల్లా కలెక్టర్ డీ ఎఫ్ ఓ, అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డీసీసీ భవన్‌లో పతాకావిష్కరణ, సీనియర్ నాయకులకు ఘన సన్మానం

### ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన డీసీసీ భవనంలో తెలంగాణ రాష్ట్ర 13వ అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య , ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , కె.ఆర్.నాగరాజు , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన సీనియర్ సిటిజెన్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు.

ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రతినిధులు, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గాల ముఖ్య నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ, యూపీఐ క్యూ ఆర్ కోడ్ సేవల ప్రారంభోత్సవం




**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం బ్యాంకు ఖాతాదారులకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను మరింత సులభతరం చేసే ఉద్దేశ్యంతో ప్రారంభించిన యూపీఐ క్యూ ఆర్ కోడ్ సౌకర్యాన్ని గౌరవనీయులైన బ్యాంకు చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఖుష్బూ గుప్తా మంగళవారం ప్రారంభించారు.

ఇటీవల డీసీసీబీ బ్యాంకు తన ఖాతాదారులకు యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సేవల ద్వారా ఖాతాదారులు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం మరియు ఇతర యూపీఐ యాప్‌ల సహాయంతో సులభంగా నగదు రహిత లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల ఖాతాదారులకు కూడా ఆధునిక బ్యాంకింగ్ సేవలను చేరవేయాలనే లక్ష్యంతో బ్యాంకు ఈ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, డిజిటల్ బ్యాంకింగ్ సేవల విస్తరణ ద్వారా ఖాతాదారులకు వేగవంతమైన, సురక్షితమైన మరియు పారదర్శకమైన సేవలు అందుతాయని తెలిపారు. బ్యాంకు అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ఈ చర్యలు ఖాతాదారులకు మరింత ప్రయోజనకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ (ఐ/సీ) కె. రవికాంత్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీమతి ఎ. జ్యోతి రాణి, డీసీఓ మహబూబ్‌నగర్ డి. కృష్ణ గారు, డీజీఎంలు, ఏజీఎంలు, బ్యాంకు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ గృహ ప్రవేశాలు ప్రారంభించిన ఆత్మ ఛైర్మెన్ జి. రాజు యాదవ్



**అక్షిత బ్యూరో, అదిలాబాద్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ధన్నూర్ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలను ఆత్మ ఛైర్మెన్ జి. రాజు యాదవ్ ప్రారంభించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద బోథ్ మండలంలోని ధన్నూర్.బి గ్రామంలో పలు ఇందిరమ్మ ఇళ్లకు సామూహికంగా గృహ ప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
గత పదేళ్లుగా పేద ప్రజల చిరకాల స్వప్నమైన సొంత ఇంటి కల నెరవేరకపోయినా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు ఇల్లు లభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కుటుంబాల తరఫున ఆశీర్వాదాలు అందించారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పం ఫలిస్తున్నదని, రానున్న రోజుల్లో కూడా ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని లబ్ధిదారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ధన్నూర్ సర్పంచ్ రోహిణి వినయ్ రెడ్డి, ఉప సర్పంచ్ కారం సుజాత తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీవో రమేష్, డీఈ హౌసింగ్ రమేష్, హౌసింగ్ ఏఈ రాహుల్, జీపీవో ముత్యం, కాంగ్రెస్ నాయకులు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో అగ్రగామిగా రాణిస్తుంది

**ఘనంగా నిర్వహించిన 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్న వేడుకలు**

**అభివృద్ధిలో ప్రపంచానికి పోటీపడుతున్న తెలంగాణ, జి. చిన్నారెడ్డి**



**నాగర్‌కర్నూల్,అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పూలమొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ,.......,... ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పన తదితర రంగాల్లో విశేష పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్నాయని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఈ నెల 5వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాను సందర్శించి ప్రాజెక్టుల పురోగతిని స్వయంగా సమీక్షించనున్నట్లు వెల్లడించారు.

వేడుకల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. తెలంగాణ జానపద కళారూపాలు, సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు సభికుల ప్రశంసలు అందుకున్నాయి.

తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన తెలంగాణ సాంప్రదాయ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇతర పాఠశాలల విద్యార్థులు తెలంగాణ ఉద్యమ గాథలు, జానపద అంశాలపై చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేశాయి.

సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అభినందించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు.

అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను ముఖ్య అతిథి, ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల ప్రదర్శన స్టాళ్లు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై కోవ లక్ష్మి ఫైర్..

**సమస్యలు దృష్టికి తీసుకువెళ్తానని అవకాశం ఇవ్వలేరు**

**సీఎం జవాబు ఏం చెప్పాలో తెలియకనే అవకాశం ఇవ్వలేదు**

**ఆదివాసి ఎమ్మెల్యేను అవమానించడం దారుణం**



**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** సభకు అధ్యక్షత వహించాల్సిన నన్నే మాట్లాడనివ్వకుండా అవమానించారు. ఒక ఆదివాసీ మహిళా ఎమ్మెల్యేపై ముఖ్యమంత్రి చూపిన ఈ వైఖరి అత్యంత బాధాకరం" అని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కానీవాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదే మాట్లాడారు. సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రోటోకాల్‌ను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సభ సాక్షిగా సమస్యలు లేవనెత్తితే ఏం జవాబు చెప్పాలో అర్థం కాకనే సీఎం నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. జిల్లా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తే అడ్డుకున్నారని, ఇది తనను మాత్రమే కాకుండా మొత్తం ఆదివాసీ సమాజాన్ని అవమానించడమేనని మండిపడ్డారు.

"నేను ఆరు గ్యారెంటీల గురించి అడగడానికి వెళ్లలేదు. మా ప్రజల కష్టాలు చెప్పడానికి వెళ్లాను. గుండి బ్రిడ్జి, లక్మాపూర్ బ్రిడ్జి, వట్టివాగు ప్రాజెక్టు, కేబీ ప్రాజెక్టు, మెడికల్ కాలేజీ, తాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితి గురించి మాట్లాడాలని అనుకున్నాను. కానీ మాట్లాడనివ్వలేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"మెడికల్ కాలేజీలో 116 పోస్టులు ఉంటే కేవలం 12 పోస్టులే భర్తీ చేశారు. 300 పడకల ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీరు లేదు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అటవీ శాఖ అనుమతుల పేరుతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఇవన్నీ చెప్పాలనుకుంటే అవకాశం ఇవ్వలేదు" అని విమర్శించారు.

కాంగ్రెస్ నాయకులపై కూడా ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వస్తే స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజల సమస్యలు ఎందుకు చెప్పడం లేదు? ప్రజల ఇబ్బందులు చెప్పాల్సిన వారు చప్పట్లు కొట్టడానికే పరిమితమయ్యారు" అని వ్యాఖ్యానించారు.

"సీఎం నన్ను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా చూశారా, ఆదివాసీ మహిళగా చూశారా తెలియదు. కానీ సభకు అధ్యక్షత వహించాల్సిన నన్నే మాట్లాడనివ్వకపోవడం అత్యంత అవమానకరం. ప్రజా సమస్యలు చెప్పే అవకాశం కూడా లేకపోతే అలాంటి పదవులు ఎందుకు? అందుకే బాధతో సభ మధ్యలో నుంచి వెళ్లిపోయాను" అని కోవ లక్ష్మి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

చివరగా, "ప్రజల కోసం పోరాడటం ఆపను. జిల్లా సమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా వెళ్తాను. బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్,వైస్ చైర్మన్ అహ్మద్, సింగల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, సర్పంచ్ పోచయ్య, కౌన్సిలర్లు బాలకృష్ణ, నాగుబాయ్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, టౌన్ అధ్యక్షుడు హైమద్, నాయకులు ని సార్ ,అశోక్ ,సాయి, కాసిం ,రవి, రాజ్ కుమార్ , అన్సార్ , నారాయణ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు,ఆర్ డి ఓ,ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ గ్రామంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ కాట్రాజ్ శ్రీశైలం**




**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట నియోజకవర్గం లోని లింగాల మండల పరిధిలో శ్రీరంగాపూర్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ13 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ ప్రసంగిస్తూ ఎంతోమంది ప్రాణ త్యాగాల వల్ల ఎన్నో ఉద్యమాల కారణంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శకుంతల, ఉప సర్పంచ్ రేనయ్య , అంగన్వాడీ టీచర్ సువర్ణ, ఆశ కార్యకర్త, పాఠశాల టీచర్, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## సీఎం పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ. డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్



**నాగర్‌కర్నూల్,అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సీఎం శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా పర్యటన సందర్భంగా బందోబస్తు చర్యలను జిల్లా ఎస్పీ ఎస్పీ.డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్. పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద స్పెషల్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించాలని, పూర్తిస్థాయిలో బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.సీఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తి రక్షణ వలయంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

## భీంగల్‌లో అంబరాన్నంటిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**భీంగల్ ,అక్షిత న్యూస్:** భీంగల్ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించిన స్థానిక చైర్ పర్సన్ బోధిరే నాగమణి గంగ స్వామి మరియు వైస్ చైర్ పర్సన్ చంటి లత జై జై నరసన్న మున్సిపల్ కమిషనర్ గజానందం మున్సిపల్ సిబ్బంది భీంగల్ మండల వార్డు కౌన్సిలర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. తెలంగాణ అమర వీరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**కొండపాక అక్షిత ప్రతినిధి:** కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి లో లబ్ధిదారురాలు అఫీజా బేగం కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి కాగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్బంగా గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేష్ గౌడ్, పంచాయతీ సెక్రటరీ నర్సిములు తో కలసి లబ్దిదారురాలితో రిబ్బన్ కట్ చేసి నూతన గృహ ప్రవేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమలత మహేందర్,వార్డ్ సభ్యులు గద్దె రాజు, తుమ్మ నాగయ్య, నహీం, సార్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ తల్లి చిత్రపటానికి, బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ, ప్రొఫెసర్ కె. జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,...... తెలంగాణ రాష్ట్ర అవతరణ ప్రజల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం విద్యార్థులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులు చేసిన ఉద్యమాలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల విశేష పురోగతి సాధించామని తెలిపారు. రైతులకు అవసరమైన సేవలు అందించడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని, అధికారులు సేవాభావంతో పనిచేయాలని సూచించారు. సాగునీటి రంగం, విద్యుత్ సరఫరా, గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి, పారిశ్రామిక రంగాల్లో జిల్లా గణనీయమైన పురోగతి సాధించిందని, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ్, సహాయం, జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా తెలంగాణ
# అవతరణ దినోత్సవ వేడుకలు..

**అమరవీరులకు మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి**

**సంక్షేమం, అభివృద్ధిలో సిద్దిపేట జిల్లా ఆదర్శంగా నిలుస్తోంది**

**రైతు, మహిళ, విద్యార్థి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**99 రోజుల 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక'తో అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువ**



**సిద్దిపేట, అక్షిత బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళు లర్పించారు. అనంతరం జిల్లా డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని, కోట్లాది ప్రజల



ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ నేడు అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నిలిచిందన్నారు. దాశరథి కృష్ణమాచార్యులు చెప్పిన "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" నేడు అభివృద్ధి రాగాలు పలుకుతోందని, కాళోజీ కలలు కన్న ప్రజల తెలంగాణను ప్రజాపాలన ప్రభుత్వం మరింత సమానత్వంతో ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామస్థాయి వరకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేలాది ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశు భ్రత కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య శిబిరాలు, రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు బీమా, పంట రుణమాఫీ వంటి పథకాల అమలుతో లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని మంత్రి వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా కోట్లాది ఉచిత బస్సు ప్రయాణాలు నమోదయ్యాయని, ఆరోగ్యశ్రీ ద్వారా వేలాది మంది పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతు వారోత్సవాలు, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, పంట కొనుగోళ్లు, రైతు భరోసా నిధుల పంపిణీ ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, ఆర్టీసీ బస్సుల పంపిణీ ద్వారా ఆర్థిక సాధికారత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తున్నామని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లా 97.85 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు. పట్టణాభివృద్ధిలో భాగంగా హుస్నాబాద్‌లో అర్బన్ ఫారెస్ట్ పార్క్, గజ్వేల్‌లో షాపింగ్ కాంప్లెక్స్, స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, నూతన ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. దుబ్బాక మునిసిపాలిటీలో రూ.15 కోట్లతో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు, వైద్యులు, పారిశుద్ధ్య కార్మికులు, మీడియా ప్రతినిధులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనపై
# మంత్రి వాకిటి శ్రీహరి మీడియా సమావేశం

**మీడియా సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, ఎస్పి జి వినీత్**

**నారాయణపేట జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక అడుగులు**

**జూన్ 4, 5 తేదీల్లో కీలక సాగునీటి ప్రాజెక్టులపై ఏరియల్ సర్వే, సమీక్ష**

**రూ. 5,000 కోట్లతో మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం**

**సరిహద్దు బ్యారేజీలు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలతో జిల్లాకు శాశ్వత నీటి భద్రత**



**మక్తల్/నారాయణపేట:** నారాయణపేట జిల్లాను వలసల జిల్లాగా కాకుండా అభివృద్ధి జిల్లాగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. దశాబ్దాలుగా సాగు, తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర ప్రతినిధులతో కలిసి జూన్ 4, 5 తేదీల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కీలక సాగునీటి ప్రాజెక్టులపై ఏరియల్ సర్వే, సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం**

ఆరు దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ పథకాన్ని ప్రభుత్వం రూ. 5,000 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. భూత్పూర్ నుంచి కొడంగల్ వరకు సుమారు 7.1 టీఎంసీల నీటిని తరలించి, తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.

ప్రాజెక్టు నిర్మాణంతో ముంపునకు గురయ్యే అనుగొండ, అంకెనపల్లి, దాదనపల్లి గ్రామాల ప్రజలకు రూ.100 కోట్లతో ఆధునిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న సంగంబండ పనులను పూర్తి చేసి రైతులకు నీరందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్**

జూన్ 4:మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి కోయిల్ సాగర్ ప్రాజెక్టు, జంగంరెడ్డిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పరిశీలన. కృష్ణా, భీమా నదులపై ప్రతిపాదిత సరిహద్దు బ్యారేజీల ప్రాంతాల ఏరియల్ సర్వే. జూరాల, నడిగడ్డ ప్రాంత ప్రాజెక్టుల పరిశీలన. సోమశిలలో రాత్రి బస.

జూన్ 5: సోమశిల నుంచి నార్లాపూర్‌కు చేరుకుని పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన. నార్లాపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లు, అనుబంధ నిర్మాణాలపై ఏరియల్ మరియు రోడ్డు మార్గ సర్వే.

అధికారులతో సమగ్ర సమీక్ష.జిల్లా అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి నారాయణపేటను సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**బీజేపీ కేంద్ర మంత్రులు,ఎంపీలు కల్లాల బాట కాదు, డిల్లీ బాట పట్టా**

**కేటీఆర్ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**అపరేల్ పార్క్, సిరిసిల్ల మార్కెట్ యార్డ ను సందర్శించిన విప్**





**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అపరేల్ పార్కు, సిరిసిల్ల మార్కెట్ యార్డులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలిసి అపరేల్ పార్కు లో వరి ధాన్యం దిగుమతినీ పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టిందని తెలిపారు.

నిన్నటి వరకు జిల్లాలో సుమారు 2,75,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. గత రబీ సీజన్‌లో 2,69,000 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరగగా, ఈసారి ఇప్పటికే గత ఏడాదికంటే 6,000 మెట్రిక్ టన్నులు అధికంగా కొనుగోలు జరిగిందన్నారు. ఇంకా జిల్లాలోని కొనుగోలు కేంద్రాల వద్ద మరో 35,000 మెట్రిక్ టన్నుల వరి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

ఈసారి వరి దిగుబడి గణనీయంగా పెరిగినప్పటికీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లర్ల వద్ద, గోదాముల వద్ద ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు.

రైస్ మిల్లుల్లో స్థలాభావం లేదా గోదాముల్లో నిల్వ సమస్యలు తలెత్తిన సందర్భాల్లో కూడా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ నిల్వ సదుపాయాలు కల్పించి ధాన్యాన్ని వెంటనే తరలించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అవసరమైన చోట్ల గోదాములు, నిల్వ కేంద్రాలు వినియోగంలోకి తెచ్చి రైతులకు ఇబ్బందులు లేకుండా వ్యవస్థను నడిపిస్తున్నామని వివరించారు.

ఇటీవలి అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్య బస్తాలను కూడా ప్రభుత్వం యథావిధిగా స్వీకరించి రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుందని ఆది శ్రీనివాస్ గారు తెలిపారు. రైతు కష్టానికి తగిన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

జిల్లాలోని సివిల్ సప్లై, మార్కెటింగ్, ఐకేపీ, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాయని చెప్పారు. హమాలీలు, లారీ డ్రైవర్లు మరియు ఇతర సిబ్బందికి భోజన వసతులు వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. మద్దతు ధర కొనుగోలులో ఎక్కడా జాప్యం లేకుండా, రైతుకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేస్తోందన్నారు.

**బీజేపీ రైతులపై కపట ప్రేమ వలకబోస్తుంది**

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కూడా ఆయన స్పందించారు తెలంగాణ రాష్ట్రం నుంచి పరిమిత పరిమాణానికే మద్దతు ధర కొనుగోలు చేస్తామని కేంద్రం చెప్పడం సరికాదని, రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని అన్నారు. రైతుల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తేవాలని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను ఉపయోగించుకోవద్దని విమర్శించారు.

బీజేపీ ఎంపీ లు రైతుల పేరు చెప్పి కల్లాల బాట పడుతున్నారని కానీ వారు నరేంద్ర మోడీని తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఒత్తిడి తేవాలని అన్నారు.. ఇద్దరి కేంద్ర మంత్రులు ఎంపీలు అందరూ కలిసి నరేంద్ర మోడీ ఇంటి ముందు ధర్నా చేసి రాష్ట్రంలో పండిన పూర్తి ధ్యానాన్ని కొనుగోలు చేసేలా చూడాలన్నారు..బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుల కోసం ఏం చేయడం లేదన్నారు. కనీసం వారి పాలిత రాష్ట్రాల్లో రైతుల రుణమాఫీ చేయలేదని అన్నారు. తెలంగాణలో రైతు ప్రభుత్వం కొనసాగుతోందని, రైతు ప్రయోజనాలను కాపాడే దిశగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మరింత వేగంగా ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

## పదవ తరగతి టాపర్లకు కేటీఆర్ 'గిఫ్ట్ ఏ స్మైల్'..



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులకు మాజీ మంత్రి భి ఆర్ స్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా ట్యాబులను పంపిణీ చేశారు..రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ కానుకను అందించడం ఎంతో సంతోషకరమని విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే ఎనిమిది చోట్ల ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దామని, తన ఆలోచన, కల కేవలం ఈ ఎనిమిది పాఠశాలలకే పరిమితం కాదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు... గతంలో కూడా జిల్లాలో దాదాపు 6 వేల మంది విద్యార్థులకు ఐపాడ్లను అందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

**ఉన్నత లక్ష్యాలు, గొప్ప భవిష్యత్తు**

విద్యార్థులు కేవలం పదవ తరగతితోనే ఆగిపోకుండా, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. అటువంటి ఉన్నత లక్ష్యాలను చేరుకునే విద్యార్థుల కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. పిల్లలు చదువులో రాణించి ఉన్నత స్థానాల్లో ఉంటే, ఆ సంతోషం తల్లిదండ్రులకు మించినది మరొకటి ఉండదని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**భీంగల్ ,అక్షిత న్యూస్ :** భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. తెలంగాణ అమర వీరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు.. 2009 డిసెంబర్లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రధాని మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ మొదలుపెట్టారు, 2014 ఫిబ్రవరిలో పార్లమెంట్లో ఆంధ్రప్రదేశ్ మండల విభజన బిల్లు ఆమోదించి జూన్ 2న తెలంగాణలో 29వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారనీ ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు పరస అనంతరావు, వివిధ గ్రామాల సర్పంచులు మరియు ఉపసర్పంచులు, భీంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన వెన్నచర్ల సర్పంచ్ సూర్యనారాయణమ్మ**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం, వెన్నచర్ల గ్రామ సర్పంచ్ సూర్యనారాయణమ్మ జాతీయ జెండాను ఎగరవేసి గ్రామ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై గ్రామ ప్రజలకు పెద్ద పెద్దపల్లి మండల ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రతి ఒక్కరి సంక్షేమమే బాధ్యతగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రజలందరికీ సంక్షేమం అందే విధంగా వారి నాయకత్వంలో పరిపాలన సుభక్షంగా జరుగుతుంది. అలాగే రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి కోసం అహర్ని చాలా కష్టపడి పని చేస్తున్నారని వారి ఆధ్వర్యంలో వెన్నచర్ల గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తాము అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల లో పరిపాలన గాలికి వదిలేసి సర్పంచ్ స్థాయి నుండి మంత్రుల సాయి వరకు ఎవరికి కూడా సంపూర్ణమైన పరిపాలన చేసే అధికారం గాని హక్కులు గాని లేకుండా ఉన్నాయి ఇటువంటి సందర్భాల్లో అన్ని గమనించినటువంటి తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ ఓడించి ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటకు ప్రజలందరూ కలిసి మద్దతుగా నిలిచారు. తద్వారా తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రతినెల మొదటి వారంలోని మొదటి తారీకు జీతభత్యాలు విడుదల చేస్తూ వారి ఆత్మస్థైర్యాన్ని పెంచుతూ వారికి గౌరవం పెంచి ఉన్నారు అలాగే ప్రతి ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగస్తులకు ప్రమాద బీమా కోటి రూపాయల వరకు ఇన్సూరెన్స్ పాలసీ చేసి ఉద్యోగస్తుల కుటుంబానికి ఎంతో ధైర్యం ఇచ్చారు అని అన్నారు. గూడు నీడ లేని వారికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన తర్వాత మరో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రజలకు ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా దగా పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంబడే మొదటి విడుదల రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇచ్చి సగర్వంగా ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా ప్రజా పాలన కొనసాగుతుంది.అలాగే ప్రతి కుటుంబం ప్రతి నెలకు 200 నుంచి 500 వరకు కరెంటు బిల్లు అయ్యే ఖర్చులు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రతి కుటుంబం కుటుంబం 2000 నుండి 3000 వేల రూపాయలు వరకు ఆదా చేసుకోవడం జరుగుతుంది. ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రతి కుటుంబానికి గౌరవం పెంచుతుంది అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బై రాములు మాజీ ఎంపిటిసి డి రవికుమార్ వార్డు మెంబర్స్ ఓర్సు నాగమ్మ చిన్న సుల్తాన్, మద్దని పద్మ అగరయ్య, వంగూరి రాం ప్రసాద్, కోళ్ల సుదర్శన్ వంగూరి స్వామి, బైని కూడా శివలీల బాబు, వంగూరి చెన్నమ్మ రామకృష్ణ, దేవరపాగ మంజుల దేవరాజ్, గ్రామ సెక్రటరీ జి సుబ్రమణ్యం గ్రామ పెద్దలు,స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ 12 సంవత్సరాల సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం టీడీపీ కార్యాలయంలో టిడిపి జెండా మరియు జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులు ప్రొఫెసర్ జయశంకర్ చాకలి ఐలమ్మ ల చిత్ర పటాలకు నివాళులర్పించి ఘనంగా తెలంగాణ ఆవిర్భవ వేడుకలు నిర్వహించి తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ

అమర వీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని దానికి ప్రభుత్వాలు పాలకులు నిబద్ధతతో వ్యవహరించాలని లేకుంటే తెలుగుదేశంపార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని హెచ్చరించారు. నాయకులు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు కేతినేని హరీష్ కొండబాల కరుణాకర్ వనమా వాసు వడ్డేం విజయ్ గుత్తా సీతయ్య పారిస్ వెంకన్న మీగడ రామారావు వాసిరెడ్డి భాస్కరరావు పాలడుగు కృష్ణ ప్రసాద్ గుండెపిన్ని నాగేశ్వరరావు బోయిన వెంకన్న మహిళా నాయకురాళ్ళు మేకల సత్యవతి తాడిశెట్టి స్వాతి మందపల్లి రజిని కామ అనిత సోలం లావణ్య చింతనిప్పు నాగేశ్వరరావు కూచిపూడి జై కన్నీటి పృథ్వి నల్లమల శ్రీనివాస్ బోడెపుడి రవి చంద్ర రవి అశ్విని కుమార్ రాయల కోటేశ్వరరావు బిక్షపతి నల్లమోతు సత్యనారాయణ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు చారి నరసింహారావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం దేశపాగ నరసింహ



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని నందు పల్లి సర్పంచ్ దేశపాగ నరసింహా అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మహేశ్వరం మండలంలోని నందు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ దేశపాగ నరసింహ జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఆయన అన్నారు.వారి పోరాట స్ఫూర్తి వల్లే నేడు మనకు స్వరాష్ట్ర ఫలాలు అందుతున్నాయని, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను సుభిక్షంగా తీర్చిదిద్దడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### మంత్రి జూపల్లి కృష్ణారావు









**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అమరవీరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి వల్లే నేడు మనకు స్వరాష్ట్ర ఫలాలు అందుతున్నాయని, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను సుభిక్షంగా తీర్చిదిద్దడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

రాష్ట్రం సాధించిన ప్రగతిలో అమరవీరుల బలిదానం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, వారి ఆశయ సాధన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

### డిజెలపై వినియోగంపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై,డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు కొనసాగింపు

### పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుందన్నారు. ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఎవరైనా వినియోగించదలకుంటే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐపిసి 188. హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 30వరకు పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ ల వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. నిషేదాజ్ఞలు ఉల్లఘించే వారిపై ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసుచట్టం, ఫసలి నిబంధనలనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కమీషనర్ తెలియజేశారు.

## నగరపాలక సంస్థలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరపాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యాలయ ప్రాంగణంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పలువురు పాలకవర్గ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు ముక్తకంఠంతో జాతీయ గీతంతో పాటు, తెలంగాణ అధికారిక గీతాన్ని ఆలాపిస్తూ త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాలు, సుధీర్ఘ పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు. అదే ఉద్యమ స్ఫూర్తితో స్వరాష్ట్రంలో ప్రభుత్వాల పరిపాలన ప్రజలకు మరింత చేరువైందన్నారు. నాటి నుండి తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమై అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తూ వస్తున్నాయని తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించిందని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పాలకవర్గం అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ అవతరణ దినోత్సవ వారోత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగాలు, పోరాటాల వల్లే తెలంగాణ స్వరాష్ట్రం సాద్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఉద్యమ నేపథ్యాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి చెందిందన్నారు. ఆనాడు నీళ్ళు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ కావాలనుకున్నామని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ నగరపాలక సంస్థ లో మా నూతన పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. ఈ వేడుకలో కార్పోరేటర్లు బండ రమణ రెడ్డి, చొప్పరి జయశ్రీ, కో ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, బల్బీర్ సింగ్, డిప్యూటీ కమీషనర్ వేణు, ఖాదర్ మొహియుద్దీన్, ఎస్ ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, ఏసిపి వేణు, శ్రీధర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.